

సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన శివరాజ్ పాటిల్, చిత్రంలో ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్

# బీజేపీకి బిగ్ షాక్

**బీఆర్ఎస్‌లో చేరిన శివరాజ్ పాటిల్**
**కండువా కప్పి ఆహ్వానించిన ముఖ్యమంత్రి కేసీఆర్**

సంగారెడ్డి, అక్టోబర్ 30: సంగారెడ్డి నియోజకవర్గం సదాశివపేట పట్టణానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు శివరాజ్ పాటిల్ ఆ పార్టీకి బిగ్ షాక్ ఇచ్చారు. సోమవారం నారాయణఖేడ్ సీఎం కేసీఆర్ సభలో బీఆర్ఎస్‌లో చేరాడు. ఆయనతోపాటు బీజేపీ కో-కన్వీనర్ సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ ప్రభుగౌడ్, బీజేపీ మైనార్టీ మోర్చ మండలాధ్యక్షుడు సయ్యద్ జలీల్ బీఆర్ఎస్‌లో చేరారు. సీఎం కేసీఆర్ శివరాజ్ పాటిల్‌ను గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీలో క్రియాశీల నాయకుడిగా పేరున్న పాటిల్ టికెట్ ఆశించి భంగపడ్డారు. ప్రస్తుతం పాటిల్ భార్య సదాశివపేట మున్సిపల్ కౌన్సిలర్‌గా కొనసాగుతున్నారు. సంగారెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ గెలుపు కోసం కృషి చేసి, గులాబీ జెండా ఎగురవేస్తామని శివరాజ్ పాటిల్‌తో పాటు బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

## మహిపాల్‌రెడ్డికి సబ్బండ వర్గాల మద్దతు

- సకల జనుల సంక్షేమమే లక్ష్యం
- పటాన్‌చెరు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి



పెరిక సంఘం సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్న సంఘం పెద్దలు

పటాన్‌చెరు, అక్టోబర్ 30: పటాన్‌చెరు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ పలు సంఘాలు ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నాయి. సోమవారం పటాన్‌చెరు పట్టణంలోని జీఎమ్మార్ కన్వెన్షన్‌హాల్‌లో క్షత్రియ రాజ్‌పుత్ సమాజ్, పెరిక సంఘం, చర్చి పాస్టర్ల సంఘం, వడ్డెర సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనాలకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి హాజరయ్యారు. పలు సంఘాల ప్రతినిధులు ఆయనకు ఏకగ్రీవ మద్దతు ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో మహిపాల్‌రెడ్డి విజయానికి సంపూర్ణ సహకారం అందజేస్తామని హామీలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తనకు మద్దతుగా తీర్మానాలు చేస్తున్న సంఘాలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కే సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్పానగేశ్, మాజీ కార్పొరేటర్ శంకర్‌యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరియాదవ్, అంజిబాబు, సీనియర్ నాయకులు దశరథరెడ్డి, వివిధ సంఘాల ప్రతినిధులు రాజన్‌సింగ్, సత్తిబాబు, లింగయ్య, ప్రశాంత్, వివిధ కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. బండ్లగూడలో బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి విజయానికి సంపూర్ణ మద్దతు అందజేస్తామని పటాన్‌చెరు డివిజన్ బండ్లగూడ ఎస్సీ కాలనీవాసులు ఏకగ్రీవంగా మద్దతు ప్రకటించారు. సోమవారం కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోపాల్, శేఖర్, డప్పుమల్లేశ్, జీతయ్య, లక్ష్మణ్, సురేశ్, కృష్ణ , అస్మా, యాదమ్మ, చంద్రమ్మ, ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

## భారీ మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు

- నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు



రేణుకాఎల్లమ్మ దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ నర్సాపూర్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి

వెల్దుర్తి, అక్టోబర్ 30: సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ సర్కారు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే ఆ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మాసాయిపేట మండల పరిధిలోని రామంతాపూర్‌లో రేణుకాఎల్లమ్మ దేవాలయంలో పూజలు, దర్గాలో ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం రామంతాపూర్‌తోపాటు లింగారెడ్డిపల్లి, రామంతాపూర్ తండాల్లో రోడ్డు ప్రమాదంలో గాయపడిన, మృతి చెందిన పలువురు కార్యకర్తలు, బాధితుల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నివర్గాలకు బీఆర్ఎస్ అండగా నిలుస్తూ, ఆదుకుంటుందన్నారు. వారివెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు మన్సూర్, జడ్పీటీసీ రమేశ్‌గౌడ్, మాసాయిపేట, వెల్దుర్తి మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల కో-ఆర్డినేటర్ వేణుగోపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ అనంతరెడ్డి, నాయకులు మోహన్‌రెడ్డి, నాగరాజు, నర్సింలు, స్టేషన్ శ్రీను, నర్సింహారెడ్డి, బాలేశ్, సిద్దిరాంలు, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణాగౌడ్, శ్రీను నాయక్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రచార హోరు

- ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే అభ్యర్థులు, పార్టీ శ్రేణులు
- ప్రజల నుంచి విశేష స్పందన



టేక్మాల్: ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ మహిళా ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు

## కాంగ్రెస్‌కు ఓటేస్తే అంధకారం

**అందోల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్**

టేక్మాల్, అక్టోబర్ 30: కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే రాష్ట్రం అంధకారంలోకి వెళ్తుందని అందోల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ అన్నారు. సోమవారం ఆయన టేక్మాల్ మండల కేంద్రంతోపాటు కోరంపల్లి, కొత్తపల్లి, గొల్లగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థికి మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. ముందుగా కోరంపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధికి కేరాఫ్‌గా నిలిపారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వని హామీలను నేరవేర్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని వెల్లడించారు. కర్నాటకలో ప్రజలు పడుతున్న కరెంట్ కష్టాలు, తెలంగాణ ప్రజలకు పీడకలలాంటివని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సీఎం కేసీఆర్ వల్లే సాధ్యమతుందన్నారు. అనంతరం టేక్మాల్‌లోని ప్రధాన చౌరస్తాలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు భక్తుల వీరప్ప, ప్రధాన కార్యదర్శి అవినాశ్, ఎంపీపీ చింతా స్వప్నారవి, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు శ్వేతా చంద్రశేఖర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు నాయికోటి సుప్రజా భాస్కర్, నాయికోటి శ్రీనివాస్, శ్రీను, ఉప సర్పంచ్ పట్నం ప్రమీల, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



ప్రచారంలో భాగంగా ఛాయ్ కాసి పోస్తున్న అందోల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్

## జగ్గారెడ్డికి ఓటు అడిగే నైతిక హక్కు లేదు

**ఎన్నికల ప్రచారంలో టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, టీఎస్‌హెచ్‌డీసీ చైర్మన్, బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్**

సదాశివపేట, అక్టోబర్ 30: ప్రజలకు ఓటు అడిగే నైతిక హక్కు ఎమ్మెల్యే జగ్గారెడ్డికి లేదని, మంత్రి హరీశ్‌రావును విమర్శించే స్థాయి జగ్గారెడ్డికి లేదని టీఎస్ఎంఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ అన్నారు. ఆదివారం రాత్రి మండల పరిధిలోని నాగ్సాన్‌పల్లి, నందికంది గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మహిళలు మంగళహారతులు, కార్యకర్తలు పూలవర్షంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో లేక ప్రజాసేవ, పరిపాలనలో జగ్గారెడ్డి ఐదేండ్లు పూర్తిగా విఫలమయ్యారన్నారు. మంత్రి హరీశ్‌రావు గోటికి కూడా జగ్గారెడ్డి సరిపోరని ఫైర్ అయ్యారు. సంగారెడ్డికి జగ్గారెడ్డి ఎన్ని సార్లు వచ్చారో, ఎన్నిసార్లు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్నారో, సంగారెడ్డికి ఎన్ని నిధులు తెచ్చారో చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. ప్రజల కోసం ఎల్లప్పుడూ ఆలోచించే వ్యక్తి చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. చింతా ప్రభాకర్ మాట్లాడుతూ తన ఆరోగ్యం కోసం చర్చిలు, మసీదు, దేవాలయాల్లో ప్రార్థనలు చేశారని, అందుకే మీ ముందు ఉండి మాట్లాడుతున్నారన్నారు. నిండు మనస్సుతో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మనబిన్ ఫౌండేషన్ చైర్మన్ ఎంఏ ముఖీమ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు, నందికంది సర్పంచ్ కుందెనరాజు, నాగ్సాన్‌పల్లి సర్పంచ్ లక్ష్మీచంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నందికందిలో మాట్లాడుతున్న టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, పక్కన బీఆర్ఎస్ సంగారెడ్డి అభ్యర్థి చింతా ప్రభాకర్